# మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు స్వాగతం పలికిన సుజిత్ రావు...



కోరుట్ల జూన్ 28 (పుదయం ప్రతినిధి) కోరుట్ల నియోజకవర్గానికి మొట్టమొదటిసారిగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ మైనార్టీ వికలాంగుల ట్రాన్స్ జెండర్ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కి శాలువా తో సన్మానించి పూల బొకేని అందజేసి స్వాగతం పలికిన టిపిసిసి డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు ఈ కార్యక్రమంలో మెట్పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ సెల్ జాయింట్ కోఆర్డినేటర్ వాకిటి సత్యం రెడ్డి మెట్పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబోద్దీన్ పాషా రాష్ట్ర కాంగ్రెస్ సేవా ప్రధాన కార్యదర్శి అందే మారుతి మల్లాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్ముల చిన్నారెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్ కోరుట్ల నియోజకవర్గ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అందే భవిత రాణి పాషా నియోజకవర్గ మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి చెన్న మమత నియోజకవర్గ మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు మైస లక్ష్మి నియోజకవర్గ మహిళా కాంగ్రెస్ కార్యవర్గ సభ్యురాలు అందే లలిత మహిళా కాంగ్రెస్ కార్యవర్గ సభ్యురాలు చిప్ప సుభద్ర కోరుట్ల నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కొడిమెల దీపక్ రాజ్ మల్లాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి గంధం రాజేశం మల్లాపూర్ మండల ఫిషర్మెంట్ అధ్యక్షులు రోడ్డ రాజు ఇబ్రహీంపట్నం మండల సేవాదళ్ అధ్యక్షులు గూడ సొల్లు ముత్యంరెడ్డి మల్లాపూర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నిమ్మల రాజు ఇబ్రహీంపట్నం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నల్లూరి సాగర్ కోరుట్ల మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కుంటాల వికాస్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకటగిరి కన్నడ గంగాధర్ మామిడి రాజశేఖర్ రెడ్డి ఇప్పపెల్లి గణేష్ మొగిలి రాజేందర్ గోపిడి నరేష్ మిట్టపల్లి మహేష్ మసూల చిన్నయ్య బైండ్ల శ్రీకాంత్ పిట్టల వెంకటేష్ కోరే రాజకుమార్ ముద్దం ప్రశాంత్ మజ్జు వేల్పుల దాస్ కనుక దినేష్ రెబ్బాస్ మల్లేష్ రమేష్ దాస్ బద్దం సుధాకర్ రెడ్డి ఉప్పులూటి రమేష్ బద్దం ఎల్లారెడ్డి పన్నాల జీవన్ రెడ్డి నల్లపోతురాజు శ్రీకాంత్ జాకీర్ జగన్ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు యూత్ కాంగ్రెస్ నాయకులు మహిళా కాంగ్రెస్ నాయకురాళ్ళు తదితరులు పాల్గొన్నారు


# మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు స్వాగతం పలికిన సుజిత్ రావు...




కోరుట్ల జూన్ 28 (పుదయం ప్రతినిధి) కోరుట్ల నియోజకవర్గానికి మొట్టమొదటిసారిగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ మైనార్టీ వికలాంగుల ట్రాన్స్ జెండర్ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కి శాలువా తో సన్మానించి పూల బొకేని అందజేసి స్వాగతం పలికిన టిపిసిసి డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు ఈ కార్యక్రమంలో మెట్పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ సెల్ జాయింట్ కోఆర్డినేటర్ వాకిటి సత్యం రెడ్డి మెట్పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబోద్దీన్ పాషా రాష్ట్ర కాంగ్రెస్ సేవా ప్రధాన కార్యదర్శి అందే మారుతి మల్లాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్ముల చిన్నారెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్ కోరుట్ల నియోజకవర్గ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అందే భవిత రాణి పాషా నియోజకవర్గ మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి చెన్న మమత నియోజకవర్గ మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు మైస లక్ష్మి నియోజకవర్గ మహిళా కాంగ్రెస్ కార్యవర్గ సభ్యురాలు అందే లలిత మహిళా కాంగ్రెస్ కార్యవర్గ సభ్యురాలు చిప్ప సుభద్ర కోరుట్ల నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కొడిమెల దీపక్ రాజ్ మల్లాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి గంధం రాజేశం మల్లాపూర్ మండల ఫిషర్మెంట్ అధ్యక్షులు రోడ్డ రాజు ఇబ్రహీంపట్నం మండల సేవాదళ్ అధ్యక్షులు గూడ సొల్లు ముత్యంరెడ్డి మల్లాపూర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నిమ్మల రాజు ఇబ్రహీంపట్నం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నల్లూరి సాగర్ కోరుట్ల మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కుంటాల వికాస్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకటగిరి కన్నడ గంగాధర్ మామిడి రాజశేఖర్ రెడ్డి ఇప్పపెల్లి గణేష్ మొగిలి రాజేందర్ గోపిడి నరేష్ మిట్టపల్లి మహేష్ మసూల చిన్నయ్య బైండ్ల శ్రీకాంత్ పిట్టల వెంకటేష్ కోరే రాజకుమార్ ముద్దం ప్రశాంత్ మజ్జు వేల్పుల దాస్ కనుక దినేష్ రెబ్బాస్ మల్లేష్ రమేష్ దాస్ బద్దం సుధాకర్ రెడ్డి ఉప్పులూటి రమేష్ బద్దం ఎల్లారెడ్డి పన్నాల జీవన్ రెడ్డి నల్లపోతురాజు శ్రీకాంత్ జాకీర్ జగన్ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు యూత్ కాంగ్రెస్ నాయకులు మహిళా కాంగ్రెస్ నాయకురాళ్ళు తదితరులు పాల్గొన్నారు

# నూక పల్లి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో మౌలిక సదుపాయాలు కల్పించాలి...

## జిల్లా కలెక్టర్కు లేఖ రాసిన 35 వ వార్డు మాజీ కౌన్సిలర్ అనుమాండ్ల జయశ్రీ



జగిత్యాల జూన్ 28 (పుదయం ప్రతినిధి) జగిత్యాల పట్టణంలో నివసించే నిరుపేద వర్గాల వారికి ఇల్లు లేని వారికి నూకపల్లి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను దాదాపు 3700 మందికి కేటాయించడం జరిగింది అందులో 290 కుటుంబాల వారు మౌలిక సదుపాయాలు లేకుండా వాళ్ళ ఆర్థిక స్థితుల దృష్ట్యా అక్కడ నివసిస్తున్నారు ఇప్పుడు అక్కడ నివసిస్తున్న వారికి కావలసిన మౌలిక సదుపాయాలు లేక చాలా ఇబ్బందులు పడుతున్నారు కావున మౌలిక సదుపాయాలలో ముఖ్యమైనవి దావఖాన కనీసం చిన్న అర్బన్ హెల్త్ సెంటర్ అత్యవసరంగా ఏర్పాటు చేసి 24 గంటలు వైద్యులు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని స్మశాన వాటిక ఏర్పాటు చేయకపోవడంతో ఇళ్ల మధ్యలో ఉన్న డంపింగ్ యార్డ్ డిఆర్సిసి సెంటర్ ముందరే శవాలు కాల్చుతున్నారు దీనివల్ల అక్కడ వాతావరణం పొల్యూషన్ ఐ అక్కడ ఇండలో నివసించే వారికి ఇబ్బందికరంగా ఉంది కావున వెన్ను వెంటనే స్మశాన వాటికకు స్థలాన్ని కేటాయించాలని అక్కడ నుండి ఎవరైనా పని నిమిత్తం జగిత్యాలకు తప్పకుండా రావాలి కావున వాళ్లకు ప్రొద్దున సాయంత్రం బస్సు సౌకర్యం కేటాయిస్తే వాళ్లకు సౌకర్యంగా ఉంటుందన్నారు స్కూల్ అంగన్వాడి సెంటర్ ప్రార్థన మందిరాలకు కూడా స్థలాలు కేటాయించాలని నూకపల్లి నుండి టి ఆర్ నగర్ ను కలుపుతూ అంతర్గాం ఒక రోడ్డు ఉంది ఇది దూరాన్ని తగ్గించే రోడ్డు కావున ఈ రోడ్డు వెంటనే వేసి ప్రజలకు అందుబాటులో తీసుకురావాలని అక్కడ ప్రజల అభ్యర్థన కలెక్టర్ డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కేటాయించిన ప్రతి ఒక్క లబ్ధిదారుడు అక్కడకు వెళ్లి నివసించడానికి సుముఖంగానే ఉన్నారు కానీ నీటి వసతి పూర్తిస్థాయిలో లేదు కరెంటు కూడా పూర్తిస్థాయిలో లేకపోవడం వల్ల నీళ్లు ఎప్పుడు వస్తాయనిది కరెంటు ఎప్పుడు పోతుందో పోతే మళ్ళీ ఎప్పుడు వస్తుందో తెలియని పరిస్థితి కావున మౌలిక సదుపాయాలు పూర్తిస్థాయిలో తొందరగా ఏర్పాటు చేయాలని లబ్ధిదారుల పక్షాన మనవి చేస్తున్నట్లు 35 వ వార్డు మాజీ కౌన్సిలర్ హనుమాం జయశ్రీ తెలిపారు

# పి..ఏ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన దృశ్యం



పెద్దపల్లి జిల్లా జూన్ 28పుదయం ప్రతినిధి): నియోజకవర్గం, రాఘవపూర్ గ్రామం:పెద్దపల్లి మండలంలోని రాఘవపూర్ గ్రామానికి చెందిన టి.జి.పి.ఏ (తెలంగాణ గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్) జిల్లా ఇంచార్జి, సుల్తానాబాద్ బాలుర గురుకుల పాఠశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్ సిలుముల సంజీవ్ తల్లి ఇటీవల మరణించగా, శనివారం టి.జి.పి.ఏ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, రాష్ట్ర నిజ నిర్ధారణ కమిటీ కన్వీనర్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జిగా ఉన్న దార మధు పరామర్శ నిమిత్తం ఆయన స్వగ్రామం నివాసానికి వెళ్లారు.ఈ సందర్భంగా మృతురాలి కుటుంబాన్ని ఓదార్చి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. టి.జి.పి.ఏ కుటుంబం సంపూర్ణ మద్దతుగా ఉందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టి.జి.పి.ఏ జిల్లా నాయకులు గుండేటి శ్రీనివాస్, కాల్వ

# గీత కార్మికుల రక్షణకే సేఫ్టీ కిట్..





మహబూబాబాద్ జిల్లా డోర్నకల్/( పుదయం ప్రతినిధి) డోర్నకల్: గీత కార్మికులకు రక్షణ కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సేఫ్టీ కిట్ ను ఇవ్వనుందని మహబూబాబాద్ జిల్లా ఎక్సైజ్ ఎస్సై మోనికా, తెలిపారు డోర్నకల్ మండలం చిలుకోడు గ్రామంలో శుక్రవారం రోజున కాటమయ్య ఆలయం వద్ద గీత కార్మికులకు శిక్షణ ఇచ్చారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్ఐ మోనికా మాట్లాడుతూ... గీతా కార్మికులకు వృత్తిలో ప్రమాదాలకు నివారించడానికి గ్రామంలో 27, మంది గీతా కార్మికులకు కాటమయ్య రక్షణ కవచం సేఫ్టీ మోకులకు తాటి చెట్టును ఎక్కే పద్ధతిని చుపెట్టినట్లు తెలిపారు.. తాటిచెట్టు ఎక్కుతూ పట్టు తప్పినా కింద పడకుండా ఉండేందుకు ప్రత్యేకంగా రూపొందించిన సేఫ్టీ మోకులను సెలెక్ట్ అయిన 27, మంది గీత కార్మికులకు అందజేస్తామని తెలిపారు..ఈ కార్యక్రమంలో చిలుకోడు గౌడ్ సంఘం అధ్యక్షుడు మంద ప్రకాష్, మహబూబాబాద్ కేజికేఎన్ గౌని వెంకన్న,కేజికేఎస్,యమగాని వెంకన్న, గ్రామ గౌడ్ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు..


# గీత కార్మికుల రక్షణకే సేఫ్టీ కిట్..




మహబూబాబాద్ జిల్లా డోర్నకల్/( పుదయం ప్రతినిధి) డోర్నకల్ : గీత కార్మికులకు రక్షణ కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సేఫ్టీ కిట్ ను ఇవ్వనుందని మహబూబాబాద్ జిల్లా ఎక్సైజ్ ఎస్సై మోనికా, తెలిపారు డోర్నకల్ మండలం చిలుకోడు గ్రామంలో శుక్రవారం రోజున కాటమయ్య ఆలయం వద్ద గీత కార్మికులకు శిక్షణ ఇచ్చారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్ఐ మోనికా మాట్లాడుతూ... గీతా కార్మికులకు వృత్తిలో ప్రమాదాలకు నివారించడానికి గ్రామంలో 27, మంది గీతా కార్మికులకు కాటమయ్య రక్షణ కవచం సేఫ్టీ మోకులకు తాటి చెట్టును ఎక్కే పద్ధతిని చుపెట్టినట్లు తెలిపారు.. తాటిచెట్టు ఎక్కుతూ పట్టు తప్పినా కింద పడకుండా ఉండేందుకు ప్రత్యేకంగా రూపొందించిన సేఫ్టీ మోకులను సెలెక్ట్ అయిన 27, మంది గీత కార్మికులకు అందజేస్తామని తెలిపారు..ఈ కార్యక్రమంలో చిలుకోడు గౌడ్ సంఘం అధ్యక్షుడు మంద రామారావు, మహబూబాబాద్ కేజికేఎస్ గౌని వెంకన్న,కేజికేఎస్,యమగాని వెంకన్న, గ్రామ గౌడ్ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు..

# అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను సన్మానించిన కాయితి నాగరాజు



కోరుట్ల జూన్ 28 (పుదయం ప్రతినిధి) కోరుట్ల నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశం స్థానిక జిఎస్ గార్డెన్లో ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్సీ ఎస్టీ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లురి లక్ష్మణ్ కుమార్ విచ్చేయగా కథలాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాయతి నాగరాజు మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ని శాలువాతో సత్కరించారు ఈ కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జువ్వాడి నర్సింగరావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు లు పాల్గొన్నారు

# అందరికీ ఆత్మరక్షణ హక్కు...



జగిత్యాల జూన్ 28 (పుదయం ప్రతినిధి) ప్రతి పౌరుడు మాన ప్రాణ ఆస్తి కుటుంబంపై దాడి జరిగినప్పుడు చట్టం నుంచి రక్షించుకునే హక్కు ఉందని తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి న్యాయవాది హరి అశోక్ కుమార్ ప్రజల సమాచారం కోసం తెలిపారు దీనినే ఆత్మరక్షణ హక్కు అంటారని తమను తాము రక్షించుకునే సమయంలో ఎదుటి వ్యక్తికి హాని కలిగినా అది నేరం కిందకు రాదు ప్రమాదం జరిగినప్పుడు పోలీసు స్టేషన్ కు కోర్టుకు వెళ్లే సమయం లేనప్పుడు అప్రమాదం నుంచి తనను తాను లేదా ఆస్తిని రక్షించుకునే తక్షణ చర్య ఎవరైనా కత్తితో దాడి చేయబోయినా ఇంట్లో దొంగలు పడినా మహిళలపై అత్యాచార దాడి జరిగిన సమయాల్లో ఈ హక్కును ఉపయోగించే బలాన్ని సందర్భంను బట్టి పరిమితంగా వాడాలి ఎలాంటి ముప్పు హాని లేనప్పుడు అధికారులు చట్టపరంగా చేసే పనులను అడ్డగించినప్పుడు నిబంధనలను అతిక్రమించినా అది వర్తించదు అక్రమ దాడి జరిగినప్పుడు అన్ని సందర్భాల్లో పోలీసులు వచ్చి రక్షించలేరు దీనిని దృష్టిలో ఉంచుకొని భారత న్యాయ సంహిత 2023 చట్టంలోని సెక్షన్ 34 నుంచి 44 ప్రకారం తనను తాను రక్షించుకునే హక్కు పౌరులకు కల్పించింది చట్టాన్ని అర్థం చేసుకొని సరైన సందర్భాల్లో ఉపయోగించుకోవాలి కానీ అది ఇతరుల ప్రాణాలకు నష్టం వాటిల్లేలా కాదని హరి అశోక్ కుమార్ వివరించారు

# చలో నిజామాబాద్ కిసాన్ సమ్మేళనం..



జగిత్యాల జూన్ 28 (పుదయం ప్రతినిధి) రాయికల్ రూరల్ మండలం వస్తాపూర్ గ్రామంలో నిజామాబాద్ లో నిర్వహించే పసుపు రైతుల కిసాన్ సమ్మేళన కార్యక్రమానికి అందరూ పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా కోరిన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డాక్టర్ బోగ శ్రావణి ప్రవీణ్ ఈ కార్యక్రమంలో రాయికల్ మండల భారతీయ జనతా యువమోర్చా నాయకులు సాయిరాజ్ మహిళా మోర్చా నాయకురాలు సబిత సుమన్ వేణు గంగాధర్ అంజి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

# పోచమ్మ ఆలయాల పరిసరాలు క్లిన్...



జగిత్యాల జూన్ 28 (పుదయం ప్రతినిధి) జగిత్యాల పట్టణంలో జరుగనున్న పోచమ్మ బోనాల ఉత్సవాలను పురస్కరించుకొని పట్టణంలోని పలు పోచమ్మ దేవాలయాల పరిసరాలను మున్సిపల్ పారిశుధ్య సిబ్బంది శుభ్రం చేశారు శనివారం మున్సిపల్ కమిషనర్ ఆదేశాల మేరకు 4, 23, 29, 10వ వార్డులలోని పోచమ్మ దేవాలయాల పరిసరాల్లోని పిచ్చి మొక్కలను తొలగించి పరిసరాల్లోని డ్రైనేజీల సిల్ట్ తొలగించి పరిసరాలను క్లిన్ చేసిన మున్సిపల్ సిబ్బంది జేసిబి తో ఆ పరిసరాలను చదును చేసి మురికి కాలువల్లో దోమల నివారణ మందు చల్లినట్లు శానిటరీ ఇన్స్ పెక్టర్ మహేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో శ్రీకాంత్ చంద్ర శేఖర్ వెంకటరమణ తోపాటు జవాన్లు పాల్గొన్నారు

# మహిళా తల్లులను కోటీశ్వరులు చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం...

**ఆరోగ్య తెలంగాణ దిశగా ప్రజా ప్రభుత్వం కృషి...**
**ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**
**సిరికొండ గ్రామంలో మహిళా సమైక్య బిల్డింగ్ పరిశీలించిన ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**
**ముఖ్యమంత్రి సహాయ నిది కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణి...**
**ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**



కోరుట్ల జూన్ 28 (పుదయం ప్రతినిధి) మహిళా తల్లులను కోటీశ్వరులు చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని అందులో భాగంగా రాష్ట్రంలో మహిళలకు పెద్ద పీట వేస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వ విప్ వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ తెలిపారు శనివారం కథలాపూర్ మండలం సిరికొండ గ్రామంలో మహిళా సంఘం బిల్డింగ్ ను ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మండల కాంగ్రెస్ నేతలతో కలిసి పరిశీలించారు అనంతరం అర్హులైన 88 మంది లబ్ధదారులకు కళ్యాణ లక్ష్మి షాది ముబారాక్ చెక్కులను అందజేశారు14 లక్షల 23 వేల విలువ గల 33 ముఖ్యమంత్రి సహాయ నిది చెక్కులను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మండల కాంగ్రెస్ నేతలతో కలిసి లబ్ధిదారులకు అందజేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ సిరికొండ గ్రామంలో అసంపూర్తిగా ఉన్న మహిళా సంఘం భవనాన్ని పరిశీలించడం జరిగిందని తెలిపారు భవన నిర్మాణం కోసం అవసరమైన నిధులు 15 రోజుల్లో మంజూరు చేస్తానని వచ్చే దసరా నాటికి సంఘ భవన నిర్మాణం పూర్తి చేసుకొని గృహప్రవేశం చేయాల్సిందిగా కోరారు సిరికొండ గ్రామంలో పార్టీలకు అతీతంగా 49 ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసినట్లు తెలిపారు దేశంలోనే తెలంగాణ రాష్ట్రం మెడికల్ హబ్‌గా మారిందన్నారు వైద్య ఆరోగ్య రంగంలో తెలంగాణ రాష్ట్రం సాధిస్తున్న ప్రగతి ఇతర రాష్ట్రాలకు స్ఫూర్తి దాయకంగా మారిందని రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి బాధ్యతలు చేపట్టగానే రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని 5 లక్షల రూపాయల నుంచి 10 లక్షల రూపాయల కు పెంచి ప్రజా ఆరోగ్య భద్రతపై ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని చాటుకుందని తెలిపారు మన ప్రాంతంలో వివిధ ఆరోగ్య సమస్యలతో చికిత్స తీసుకున్న వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వార ఎల్ఓసి ల ద్వారా ఇప్పటి వరకు 20 కొట్లు పై చెక్కుల మంజూరు చేయడం జరిగిందని తెలిపారు పేదలకు వైద్య పరంగా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు రాష్ట్రాన్ని గత ప్రభుత్వం అప్పుల కుప్పగా మార్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రాన్ని అభివృద్ధిలో తీసుకెళ్తున్నారన్నారు గత ప్రభుత్వం పెట్టిన ఒక్క పథకాన్ని కూడా రద్దు చేయకుండా వాటిని కొనసాగిస్తూ నూతన పథకాలను అమలు చేస్తున్నామన్నారు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన మాట మేరకు మహిళ తల్లులకు ఉచిత బస్సు ప్రయాణం 500 రూపాయల కే సిలిండర్ 10 లక్షల అరోగ్య శ్రీ నూతన రేషన్ కార్డులు సన్నం బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందన్నారు దేశంలోని అసమానతలు తొలగించి కుల మత భేదం లేకుండా ఉండేందుకు రాష్ట్ర ప్రభుత్వం దేశానికి ఒక రోల్ మోడల్ గా కుల గణన చేసి నిలిచిందన్నారు కామారెడ్డి డిక్లరేషన్ లో ఇచ్చిన మాట ప్రకారం బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయడం జరుగుతుందన్నారు ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న ఎస్సీ వర్గీకరణ చేయడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో కథలాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాయితి నాగరాజు కథలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పుంద్ర నారాయణరెడ్డి మార్కెట్ కమిటీ వైస్ చైర్పర్సన్ పులి శిరీష హరిప్రసాద్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తొట్ల అంజయ్య కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు షాదీ ముబారక్ కళ్యాణ లక్ష్మి ముఖ్య మంత్రి సహాయ నిధి చెక్కుల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ రాష్ట్రంలో పదేళ్ల బిఆర్ ఎస్ పాలనలో ఇరిగేషన్ భ్రష్టు పట్టించారు.

**-మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**




గద్వాల జూన్ 28 (వుదయం ప్రతినిధి) జోగులాంబ గద్వాల జిల్లా ధరూరు మండలం ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టును భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సందర్శించారు. తధనంతరం గద్వాల ఐ డి ఒ సి కార్యాలయంలో రివివ్ మీటింగ్ లో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పదేళ్ల బిఆర్ ఎస్ పాలనలో ఇరిగేషన్ భ్రష్టు పట్టించారు.పదేళ్లపాటు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రాజెక్టు లకు మెయింటనెన్స్ చేయలేదని.కాళేశ్వరం ప్రాజెక్టులో కమిషన్లకు కక్కుర్తి పడి చేసుకున్నారు. భారీ వాహనాలను జూరాలపై నడపడం సేఫ్టీ కాదని ఆనాడే నిర్ధారించారు. కానీ గత ప్రభుత్వం పట్టించుకోలేదు. జూరాల డ్యామ్ కు అనుసంధానంగా మరో బ్రిడ్జి కి 100 కోట్లు ఇప్పుడే మంజూరు చేస్తున్నాము. భారీ వాహనాల వల్ల జూరాల ప్రాజెక్టు కు ప్రమాదం ఉందని తెలిసి ముఖ్యమంత్రి తరపున 100 కోట్లు మరో బ్రిడ్జి నిర్మాణంకి మంజూరు చేస్తున్నాం.పదేళ్ల పాటు అధికారంలో ఉండి ప్రాజెక్టులను పట్టించుకోకపోవడంతోనే ప్రాజెక్టులు దెబ్బతింటున్నాయి. పూడికతీత పనులు కూడ చేపట్టలేదు. జూరాల ప్రాజెక్టు పూడికతీత పనులు వెంటనే చేపడతాం. 300 కోట్లతో రెండవ గ్యాంటి క్రెన్ మంజూరు చేస్తున్నాం. 4 టీఎంసీల నీటిని ర్యాలంపాడు రిజర్వాయర్లో నింపేలా పనులు చేపడుతుంది కాంగ్రెస్ ప్రభుత్వం.మల్లమ్మకుంట రిజర్వాయర్ పనులను కూడ పూర్తి చేస్తాం. 90% పూర్తయినా నెట్టెంపాడు పనులు పూర్తి చేయలేకపోయింది. 2753 కోట్లు మంజూరు చేశామని . డిసెంబర్ నాటికి 100% పనులు చేసి నెట్టెంపాడు పూర్తి చేస్తాం.మక్తల్ లో పెండింగ్ లో ఉన్న పనులన్నీటిని యుద్ధ ప్రాతీపదికన పూర్తి చేస్తాం. ఇరిగేషన్ శాఖలో 1100 మంది ఇంజనీర్లను నియమించాం. తప్పుడు రాజకీయాలు బంద్ చేయండి. ఇరిగేషన్ శాఖను బలపరచడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుంది.మంత్రి శ్రీహరి కామెంట్స్ వరదలు ముందుగా రావడంతో పనులు పూర్తి కాలేకపోయాయి. ప్రతిపక్షాలు అనవసర రాద్ధాంతం చేస్తున్నాయి. అబద్రతకు గురవుతుంది, క్రింది ప్రాంతాలు అప్రమత్తంగా ఉండాలని ప్రతిపక్షాలు భయాందోళనకు గురి చేశారు. కాళేశ్వరం క్రుంగిపోతే ఏమికాదని మాట్లాడిన ప్రతిపక్షాలు అనవసరంగా రాద్ధాంతం చేస్తున్నాయి. ప్రజలను తప్పుదోవ పట్టించి బొక్కబోర్ల పడుతున్నారు ప్రతిపక్షాలు అని అన్నారు. ఈ కార్యక్రమంలో మస్యశాఖ మంత్రి వాకిటి శ్రీహరి, వైస్ ఛైర్మెన్ చిన్నారెడ్డి, నారాయణపేట శ్యాసన సభ్యులు పర్నికా రెడ్డి, గద్వాల శ్యాసన సభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి,అల్లంపూరు శ్యాసన సభ్యులు విజేయుడు, ఇరిగేషన్ ఎస్ ఇ రహీముద్దిన్, కలెక్టర్ బి ఎమ్ సంతోష్, ఎస్పీ టి శ్రీనివాసరావు తదితర అధికారులు నాయకులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలు పరిష్కరించాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ వినతిపత్రం.



పరకాల జూన్ 28 (వుదయం ప్రతినిధి): సిపిఎం పార్టీ పరకాల పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి బొచ్చు కళ్యాణ్ మాట్లాడుతూ పరకాల పట్టణంలోని 2వ వార్డులో సైడు కాలువలు డ్రైనేజీ లేక తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విషయం గురించి గతంలో పలుమార్లు ఫిర్యాదు చేయడం జరిగింది అయినా సమస్య పరిష్కారం కాలేదు. రెండు సంవత్సరాల క్రితం రోడ్డు కోసం అని కంకర పోసి రోడ్డు పోయకుండా వదిలేశారు.దానివల్ల కాలనీవాసులు రోడ్డు లేక తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారు. కాలనీలో వీధిలైట్లు వెలుగక ప్రజలు చీకట్లోనే ఉంటున్నారు. పలు సమస్యలపై స్పందించి రెండో వార్డులోని ప్రజా సమస్యలను పరిష్కరించాలని స్థానిక కమిషనర్ కి వినతి పత్రం ఇవ్వడంతో కమిషనర్ స్పందిస్తూ త్వరలోనే మీ వార్డుకు రోడ్డు మరమ్మతులు వీధిలైట్లు చేయిస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ నాయకులు మడికొండ ప్రశాంత్ బొచ్చు ఈశ్వర్ పలువురు పాల్గొన్నారు.

# ప్రయోగశాలలు నిర్వహణ పట్ల అసంతృప్తి.

**-ట్రైనీ కలెక్టర్ సౌరబ్ శర్మ,**



చంద్రుగొండ, జూన్ 28: ( ఉదయం ప్రతినిధి): మండల కేంద్రం లోని ఉన్నత పాఠశాలల్లో ప్రయోగశాలల నిర్వహణ ఆశించిన స్థాయిలో ఉండటం లేదని, దీనివల్ల విద్యార్థులు శాస్త్ర విజ్ఞానం పట్ల ఆసక్తి కోల్పోయే ప్రమాదం ఉందని శిక్షణా కలెక్టర్, సౌరబ్ శర్మ, ఐ.ఏ.ఎస్ అన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చంద్రుగొండ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సుజాతనగర్ లలో ఉన్న అటల్ టింకరింగ్ ల్యాబ్, సాధారణ ప్రయోగశాలలను సందర్శించిన ఆయన వీటి నిర్వహణ పట్ల అసంతృప్తిని వ్యక్తం చేస్తూ వీటిని సక్రమంగా నిర్వహిస్తూ విద్యార్థులలో ఆశించిన సామర్థ్యాలు రాబట్టవచ్చని అన్నారు. ఈ ప్రయోగశాలలో సక్రమంగా నిర్వహించకపోవడం పట్ల ప్రదానోపాధ్యాయులతో మాట్లాడుతూ, విద్యార్థి జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవడానికి ప్రయోగశాలలు ఎంతగానో ఉపయోగపడతాయని, అటువంటి ప్రయోగశాలల నిర్వహణ సరిగ్గా ఉన్నప్పుడే విద్యావ్యవస్థ చక్కగా ఉంటుందని అందువల్ల ఈ ప్రయోగశాలలను సక్రమంగా నిర్వహించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని, ప్రయోగశాలలకు ఇంకా ఏమైనా పరికరాలు అవసరమైతే తనను సంప్రదించాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు. అదేవిదంగా ఆయా పాఠశాలల్లోని 10వ తరగతి విద్యార్థులతో ట్రైనీ కలెక్టర్ కాసేపు ముచ్చటించారు. సబ్జెక్టు పట్ల వారి అవగాహనను పరిశీలించారు. ఈ సందర్భంగా చంద్రుగొండ ఉన్నత పాఠశాల ఆవరణలో ట్రైనీ కలెక్టర్ గారు మొక్కను నాటారు. ఈ సందర్భన లో శిక్షణ కలెక్టర్ తో పాటుగా జిల్లా విద్యాశాఖ కోఆర్డినేటర్లు యస్. కె. సైదులు, నాగ రాజశేఖర్ ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు...

# రాజకీయాలకతీతంగా ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలి.

**-గ్రామా ల్లో తక్షణమే హెల్త్ క్యాంపులు నిర్వహించాలి.**




నర్సంపేట జూన్ 28 (వుదయం ప్రతినిధి): నర్సంపేట పట్టణంలో ఎంసిపిఐ (యు) పార్టీ ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో రాజకీయాలకతీతంగా అర్హులైన పేదలకు ఇండ్లను కేటాయించాలని తాసిల్దార్ కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎంసీ పి ఐ (యు) రాష్ట్ర కమిటీ సభ్యురాలు వంగల రాగ సుధా, నర్సంపేట డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ఒకటి రెండు తప్ప మిగతా హామీలు ఏవి కూడా అమలు కావడం లేదన్నారు. సీజనల్ వ్యాధులు విజ్రింబిస్తున్న క్రమంలో గ్రామాల్లో తక్షణమే హెల్త్ క్యాంపులు నిర్వహించాలని వారు డిమాండ్ చేశారు. ప్రజాస్వామిక హక్కులపై గత పాలకుల వలె నిర్బంధాలు తీవ్రమయ్యాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజా ప్రభుత్వం అని చెప్పుకుంటున్న కాంగ్రెస్ సర్కార్ ప్రజా సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ నాయకుడు కర్నె సాంబయ్య, జన్ను విజయ, దొమ్మాటి విమల, గౌడిశాల లక్ష్మి, సోలంకి భాగ్య ,సమ్మక్క తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు పరామర్శించిన శ్రీనివాస్ రెడ్డి



రాయపర్తి జూన్ 28 (వుదయం ప్రతినిధి): మండల కేంద్రం అంబేద్కర్ కాలనీ లో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు ఐత యాకయ్య ఇటీవల అనారోగ్యంతో చికిత్స తీసుకోని ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటుండుగా వారిని ,వివిధ గ్రామాలలో కొన్ని కుటుంబాలను రాష్ట్ర మాజీ మంత్రి, పాలకుర్తి బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు, ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరూపాటి శ్రీనివాస్ రెడ్డి సందర్శించి వారిని పరామర్శించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, మాజీ జెడ్పిటిసి రంగు కుమార్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి పూస మధు ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ లేతగుల రంగారెడ్డి, ఎస్టి ఉద్యోగుల రాష్ట్ర ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్, ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, గారే నర్సయ్య,, ఐత రామచందర్ , మండలం యూత్ ప్రధాన కార్యదర్శి సంకినేని ఎల్ల స్వామి, చిలువేరు సాయి గౌడ్, చందు రాము, ఉబ్బని సింహాద్రి, వసుంధర నాయక్, జాజూ నాయక్, గజ్జవెల్లి ప్రసాద్, ఎండి యూసుఫ్ తదితరులు పాల్గొన్నారు.

# విధులకు ఆటంకం కలిగించిన వారిపై కేసు నమోదు




జన్నారం, జూన్ 28(వుదయం విలేకరి) విధులకు ఆటంకం కలిగించిన వారిపై కేసు నమోదు చేశామని ఎస్సై గొల్లపల్లి అనూష పేర్కొన్నారు. శుక్రవారం రోజున జన్నారం మండలంలోని చింతగూడ గ్రామ శివారులో సాయంత్రం ప్రాంతంలో పేకాట ఆడే వారిని ఎస్ఐ తమ సిబ్బంది తో కలిసి పట్టుకొని విచారించుచుండగా అదే సమయంలో అక్కడికి వచ్చిన దండేపల్లి మండలంలోని చింతపల్లి గ్రామానికి చెందిన అలిశెట్టి మహేష్,రాజంపేట గ్రామానికి చెందిన మెంగని శేఖర్ అను వ్యక్తులు పేకాట ఆడే వారిని విచారించకుండా పోలీసుల విధులకు ఆటంకం కలిగించి బూతులు తిట్టి, బెదిరించారు.దీంతో విధులకు ఆటంకం కలిగించిన వారిపై కేసు నమోదు చేశామని అన్నారు.అలాగే పోలీసుల విధులకు ఎవరైనా ఆటంకం కలిగిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడునని హెచ్చరించారు.

## కామ్రేడ్ గాజర్ల రవి అలియాస్ గణేష్ సంస్కరణ సభలో పాల్గొన్న పరకాల ఎమ్మెల్యే రేవూరి.



పరకాల జోన్ 28 (వుదయం ప్రతినిధి):జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం వెలిశాల గ్రామానికి చెందిన మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు, ఏవోబీ స్పెషల్ జోనల్ కమిటీ కార్యదర్శి, 2004 శాంతి చర్చల ప్రతినిధి గాజర్ల రవి అలియాస్ గణేష్ అలియాస్ ఉదయ్ మృతి చెందగా శనివారం వెలిశాల గ్రామంలో నిర్వహించిన వారి సంస్మరణ సభలో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొన్నారు.అనంతరం వారి చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి,గాజర్ల కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## కట్కూరి సమ్మక్క పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి.



పరకాల జూన్ 28 (వుదయం ప్రతినిధి): పరకాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పిఎసిఎస్ పరకాల మాజీ చైర్మన్ కట్కూరి దేవేందర్ రెడ్డి తల్లి కట్కూరి సమ్మక్క శనివారం ఉదయం మృతి చెందిన విషయం తెలిసిన టిపిసిసి ఉపాధ్యక్షుడు దొమ్మటి సాంబయ్య పరకాల శాసనసభ్యులు ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి నాగారంలోని కట్కూరి దేవేందర్ రెడ్డి నివాసానికి వెళ్లి వారి తల్లి కట్కూరి సమ్మక్క పార్థిహదేహాన్ని సందర్శించి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం దేవేందర్ రెడ్డి పరామర్శించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చి మనోధైర్యాన్ని కల్పించారు.

# బచ్చోడు ఎమ్ పి యు పి ఎస్ పాఠశాల వద్ద స్పీడ్ బ్రేకర్స్ , పాఠశాల సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలి.



పాలేరు జూన్ 28 (వుదయం ప్రతినిధి): తిరుమలాయపాలెం మండలపరిధిలోని బచ్చోడు గ్రామంలో గల ప్రాథమిక పాఠశాల దమ్మాయిగూడెం టు కాకరవాయి హైవే రోడ్డు వెళ్లే ప్రక్కన్నే ఉండటం వలన ఉదయం పూట పిల్లలు పాఠశాలకు వచ్చేటప్పుడు అదేవిధంగా మళ్లీ పాఠశాల వదలగానే ఇండ్లల్లో కి వెళ్లేటప్పుడు వచ్చే పోయే వాహనాలు ట్రాక్టర్లు , లారీలు, బైకులు వగైరా వాహనాలు వేగంగా వెళ్ళటం వలన పిల్లలు పాఠశాలకు వచ్చే క్రమంలో., వెళ్లేక్రమంలో రోడ్డు దాటలేక ఇబ్బంది పడుకున్నారని పిల్లల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఆ పాఠశాలకు కొద్ది దూరంలో ఇరువైపులా స్పీడ్ బ్రేకర్లు వేయించాలని, అదేవిధంగా ఇచ్చట పాఠశాల కలదని సూచిక బోర్డులు వేయించాలని అధికారులను గ్రామంలోని పిల్లల తల్లిదండ్రులు కోరుకుంటున్నారు. ఇట్టి విషయాలను ఎప్పటినుంచో అధికారులదృష్టికి తీసుకువస్తున్నా ఇప్పటివరకు పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా ప్రమాదాలు జరగకముందే అధికారులు స్పందించాలని తెలియజేస్తున్నాం కాబట్టి తక్షమైన స్పందించి పాఠశాలకు ముందు స్పీడ్ బ్రేకర్లు వేయించి ప్రమాద సూచికలను , పాఠశాల సూచికలను పిల్లల తల్లిదండ్రులు కోరుకుంటున్నారు అదేవిధంగా ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కూడా ఇట్టి విషయాలపై అధికారులు స్పందించాలని కోరారు

# విద్యార్థులకు ఉచితంగా బ్యాగులు, నోట్ పుస్తకాలు పంపిణీ



అలంపూర్ జూన్ 28 (వుదయం ప్రతినిధి) అయిజ మండలం సిందనూరు గ్రామ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో 126 మంది విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, అవసరమైన కిట్ లను ఉచితంగా జి పావని విద్యాసాగర్, ఎం బసవరాజ్ అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మోటివేషనల్ స్పీకర్ మేడికొండ వెంకటేష్ నేటి సమాజం... తల్లిదండ్రుల పాత్ర అనే అంశంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా దాతలు ఎం బసవరాజ్, సాగర్ మాట్లాడుతూ విద్యార్థులు ఇబ్బంది పడకుండా ఉచితంగా స్కూల్ బ్యాగ్ లో అందించడం జరిగిందని, తల్లిదండ్రులు విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చదివించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి వై యూత్ గ్రామ పంచాయతీ కార్యదర్శి, గ్రామ యువత పాల్గొనడం జరిగింది.

# దంపతులపై దాడి

**-దర్గా సిబ్బందిపై విమర్శలు.**



పర్వతగిరి, జూన్ 28 ( వృదయం ప్రతినిధి ) : పర్వతగిరి మండలంలోని ప్రముఖ యాత్ర స్థలం అన్నారం షరీఫ్ దర్గాలో హృదయ విధారకమైన సంఘటన వెలుగులోకి వచ్చింది, వృద్ధ దంపతులు తనపై మంత్రాలు చేశారని అనుమానించిన వ్యక్తి వారిపై దాడి చేశాడు. దాడి రాత్రి సమయంలో జరుగగా దర్గా సిబ్బంది వారి విధులకు హాజరు కాలేదు. ఫలితంగా గొడవను ఆపేవారు కానీ అడ్డుకునే వారు కానీ లేకుండా పోయింది. కీలకమైన ఆధారాలను అందించగల సిసిటివి కెమెరాలు సంఘటన సమయంలో పనిచేయలేదు. ఇది పోలీసు దర్యాప్తును గణనీయంగా అడ్డుకుంది, దాడికి సంబంధించిన స్పష్టమైన ఫుటేజ్ లేకుండా చేసింది. దాడి సమయంలో దర్గా సిబ్బంది లేకపోవడం వారికి విధి పట్ల నిబద్ధతపై తీవ్రమైన ప్రశ్నలను లేవనెత్తింది. జిల్లా మైనారిటీ అధికారి,స్థానికులు సిబ్బంది పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. సిబ్బంది వారు తమ విధులను ఖచ్చితంగా పాటించాలని జిల్లా మైనార్టీ అధికారులు ఆదేశాలు జారీ చేసినప్పటికీ భక్తుల భద్రతను చుసుకోవడంలో, నిఘా వ్యవస్థలను నిర్వహించడంలో సిబ్బంది అసమర్థతను తెలియజేస్తుంది. సాక్ష్యాలు లేకపోవడంతో పోలీసులు దర్యాప్తులో సవాళ్లను ఎదుర్కొంటున్నారు. దాడి చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేయడానికి వారు స్థానిక వ్యక్తిని సంప్రదించారు, కానీ దర్గా సిబ్బంది ఆ వ్యక్తి ఫిర్యాదును అడ్డుకోవడం వారి పని తీరును తెలియబరుస్తుంది. సంఘటన తీరుపై గ్రామస్తులు ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. సిబ్బంది పనితీరు, దర్గా నిర్వహణపై ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేశారు. పనిచేయని సిసి కెమెరాలు, సిబ్బంది గైర్హాజరు భక్తుల భద్రత గురించి ఆందోళనలను రేకెత్తించాయి.

# ఆసుపత్రి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే.



లక్షెట్టిపేట, జూన్ 28 (వుదయం ప్రతినిధి): పట్టణంలో నూతనంగా నిర్మిస్తున్న ప్రభుత్వ ఆసుపత్రి పనుల శనివారం ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు పరిశీలించారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... జూలై మూడు న ప్రారంభిస్తాం అనుకున్న ఆసుపత్రి కొన్ని అనివార్య కారణాలవల్ల జులై పది లేదా పన్నెండు వ తేదీన ప్రారంభిస్తామని తెలిపారు. ఆసుపత్రి పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. ప్రజలకు కార్పొరేట్ వైద్యం అందించడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. ఎమ్మెల్యే వెంట తహసిల్దార్ దిలీప్ కుమార్, పట్టణ అధ్యక్షులు ఎండి ఆరిఫ్,జిల్లా ఉపాధ్యక్షులు చింత అశోక్ కుమార్, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చెల్లా నాగభూషణం, ఆర్టిఏ మెంబర్ అంకతి శ్రీనివాస్, రామ్ దేని వెంకటేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజు, సయ్యద్ హాజీ, రాకేష్ తదితరులు ఉన్నారు.

# గౌడ కులస్తులకు కాటమయ్య రక్షణ కిట్లు పంపిణీ.



ఖానాపురం జూన్ 28 (వుదయం ప్రతినిధి): గౌడ కులస్తులకు కాటమయ్య రక్షణ కిట్లను పంపిణీ చేసినట్టు వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు తెలిపారు. మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఇంటి వద్ద గౌడ కులస్తులకు నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహాయ సహకారంతో మంజూరైన కాటమయ్య రక్షణ కిట్లను మండలంలోని అశోక్ నగర్, అయినపల్లి, రంగాపురం గ్రామాల గౌడ కులస్తులకు పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎడ్ల జగన్మోహన్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు పిండి కుమార్, నాయకులు నాంచారి కుమార్, వరదయ్య, జగన్ తదితరులు పాల్గొన్నారు.

# మృతదేహానికి శ్రద్ధాంజలి ఘటించిన బీఆర్ఎస్ నాయకులు.



ఖానాపురం జూన్ 28 (వుదయం ప్రతినిధి): మండలంలోని కొత్తూరు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు జాటోత్ రమేష్ నానమ్మ జాటోత్ మంగమ్మ(95) అనారోగ్యంతో మృతి చెందగా మృతదేహాన్ని బిఆర్ఎస్ పార్టీ నాయకులు సందర్శించి మృతదేహంపై పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించి మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు భూస అశోక్ యాదవ్, జాటోత్ సదర్ లాల్, జాటోత్ బాలు, బందారపు శ్రీనివాస్, బోడ చందు, జాటోత్ వస్రం, జాటోత్ రామన్న, బొమ్మెర మునేందర్ తదితరులు పాల్గొన్నారు.

# తల్లి వదిలేసి చదువు మానేసిన చిన్నారికి అండగా నిలిచిన

-జయశంకర్ ఫౌండేషన్.

-విద్యార్థినికి అన్ని విధాలా అండగా ఉంటాము.

-ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి.



జూన్ 28 భూపాలపల్లి (వుదయం ప్రతినిధి): జయశంకర్ భూపాలపల్లి జిల్లా మండలం: గూడాడుపల్లి గ్రామానికి చెందిన దాసరపు శ్రీజ (14) చిన్నతనంలోనే శ్రీజ ను వాళ్ళ అమ్మ వదిలేసి వెళ్ళిపోయింది అప్పటినుండి వాళ్ళ నాన్న మానసికంగా కృంగిపోయి తాగుడుకు బానిస అయ్యాడు అప్పటినుండి శ్రీజను పట్టించుకునే వాళ్ళు ఎవరు లేకపోవడంతో స్కూల్ బంద్ చేసి వేరే ఊరిలో ఒకరి ఇంట్లో పనిమనిషిగా పనిచేస్తూ ఉండిపోయింది శ్రీజ పరిస్థితిని చూసి గూడాడుపల్లికి చెందిన చంద్రగిరి శ్రీకాంత్ అనే యువకుడు ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ వారికి విషయం చెప్పడంతో వెంటనే స్పందించిన ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి ఆ చిన్నారి దగ్గరికి వెళ్లి శ్రీజ పరిస్థితి తెలుసుకొని వెంటనే ఆ చిన్నారికి బట్టలు, బుక్స్ పెన్నులు, మిగతా సామాను కొనిచ్చి, చిట్యాల కస్తూర్బా హాస్టల్ లో జాయిన్ చేయించడం జరిగింది అలాగే శ్రీజ పూర్తి బాధ్యతలు మేమే చూసుకుంటామని శ్రీజ పై చదువులకు కూడా సహాయక సహకారాలు అందిస్తామని భవిష్యత్తులో ఆమె పెళ్లి కూడా మేమే చేస్తామని చైర్మన్ అయిలి మారుతి తెలియజేశారు అలాగే శ్రీజ పరిస్థితి గురించి తెలియజేసిన చంద్రగిరి శ్రీకాంత్ ని చైర్మన్ అయిలి మారుతి ప్రత్యేకంగా అభినందించారు ఇలాగా ఇంకా ఎవరైనా ఉంటే మా ఫౌండేషన్ వారికి ఫోన్ చేసి తెలపమని తెలియజేశారు అలాగే ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ చిట్యాల మండల ఇంచార్జ్ లౌడియ రాజునాయక్, దుగ్యాల స్వామి తదితర సభ్యులు పాల్గొన్నారు

# మాజీ సర్పంచ్ తలారి మొగులయ్య కుమారుడు తలారి సురేష్ మృతి

-కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపిన త్రిష-మణికంఠ



అందోల్, జూన్ 28 (వుదయం ప్రతినిధి): సంగారెడ్డి జిల్లా వట్ పల్లి మండలంలోని మేడికుంద కాంగ్రెస్ పార్టీ మాజీ సర్పంచ్ తలారి మొగులయ్య కుమారుడు తలారి సురేష్ చనిపోయిన వార్త తెలియగానే శనివారం తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా కుమార్తె త్రిష-మణికంఠ చేరుకొని వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.అనంతరం ఆమె మాట్లాడుతూ వారి కుటుంబాని కాంగ్రెస్ పార్టీ అండదండలు ఎప్పుడు అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ కచూర్ రావు , శేషారెడ్డి , వట్ పల్లి మండలాధ్యక్షుడు రమేష్ జ్యోషి , మాజీ యం.పి. పి విట్టల్ , వెంకట్ పాటిల్, పెద్దన్న , హబీబ్ తదితరులు పాల్గొన్నారు. ఫోటో ఫైల్ 1. కుటుంబ సభ్యులకు ఓదారుస్తున్న త్రిష-మణికంఠ దృశ్యం

# కోరుట్లలో మంత్రి లక్ష్మణ్ కుమార్ పర్యటన.





కోరుట్ల జూన్ 28 (వుదయం ప్రతినిధి) రాష్ట్ర ఎస్సీ ఎస్టీ మైనార్టీ వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన మొదటి సారి కోరుట్ల నియోజకవర్గానికి విచ్చేసిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు ఆధ్వర్యంలో పెద్దఎత్తున స్వాగతం పలికారు ముందుగా సాయిబాబా ఆలయాన్ని సందర్శించి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం బస్ స్టాండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి ఇటీవల వినాయక విగ్రహ తయారీ కేంద్రంలో పని చేస్తున్న కార్మికులు ప్రమాదవశాత్తు విద్యుత్ ఘాతంతో మృతి చెందగా వారి కుటుంబాలకు ప్రభుత్వం నుండి మంజూరైన పరిహార చెక్కులను అధికారులతో కలిసి పంపిణీ చేశారు అనంతరం కల్లూరు రోడ్ వద్ద గల సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్లో విద్యార్థులతో కలిసి భోజనం చేశారు అనంతరం మీడియాతో మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర మంత్రిగా పదవి బాధ్యతలు చేపట్టిన మొదట సారీ కోరుట్ల నియోజకవర్గానికి వచ్చిన నాకు ఇంత పెద్ద ఎత్తున స్వాగతం పలికిన నాయకులకు కార్యకర్తలకు పార్టీ శ్రేణులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నామని ఇటీవల వినాయక విగ్రహ తయారీ కేంద్రంలో ప్రమాదవశాత్తు విద్యుత్ ఘాతంలో మృతి చెందిన కార్మికుల కుటుంబాలకు అండగా ఉండే విధంగా 5 లక్షల చొప్పున ప్రభుత్వం తరపున మంజూరైన చెక్కులను వారి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగిందనీ ఇట్టి సంఘటన చాలా బాధాకరమని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మిగతా కార్మికుల ఆరోగ్య పరిస్థితి గురించి కూడా అడిగి తెలుసుకోవడం జరిగిందని అదే విధంగా సోషల్ వెల్ఫేర్ స్కూల్ లో విద్యార్థులతో కలిసి భోజనం చేయడం జరిగిందని జిల్లాలో విద్య పరంగా స్కూల్ లో మౌలిక వసతులు కల్పన పక్క భవనాల ఏర్పాటు టాయిలెట్లు ఏర్పాటు మెనూ ప్రకారం భోజన సదుపాయం వంటి అంశాలపై ప్రత్యేకంగా దృష్టి సారించడం జరిగిందని కార్పరెట్ విద్య బోధన స్థాయిలో ప్రభుత్వ పాఠశాలలో విద్య బోధన నిర్వహించడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు కొమిరెడ్డి విజయ్ ఆజాద్ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ప్రణాళికాబద్ధంగా డివిజన్ల అభివృద్ధి ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి కోటి నలభై లక్షల రూపాయలతో చేపట్టనున్న సీసీ రోడ్ల పనులకు శంకుస్థాపన



సంగారెడ్డి జిల్లా, పటాన్చెరు బల్దియా పరిధిలోని పటాన్చెరు, రామచంద్రపురం, భారతి నగర్ డివిజన్ల పరిధిలో శరవేగంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. పటాన్చెరు డివిజన్ పరిధిలోని అంబేద్కర్ విగ్రహం నుండి మున్నూరు కాపు సంఘం వరకు ఒక కోటి 40 లక్షల రూపాయలతో నిర్మించ తలపెట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శనివారం ఉదయం పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిసి రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు, తదితర మౌలిక వసతుల కల్పనకు నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు. నూతనంగా ఏర్పాటు అవుతున్న కాలనీలలోనూ అభివృద్ధి పనులకు శ్రీకారం చుడుతున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పటాన్చెరు కార్పోరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నరసింహారెడ్డి, జిహెచ్ఎంసి డి ఈ నరేందర్, ఏఈ శివకుమార్, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్మశాన వాటిక అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే జిఎంఆర్



సంగారెడ్డి జిల్లా, జూన్ 28 (వుదయం ప్రతినిధి): పటాన్చెరు డివిజన్ పరిధిలోని చిన్న వాగు సమీపంలో గల స్మశాన వాటికలో చేపడుతున్న అభివృద్ధి పనులను శనివారం ఉదయం పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.49 లక్షల రూపాయల జిహెచ్ఎంసి నిధులతో ప్రహరీ గోడ, చితి మండపాలు నిర్మిస్తున్నామని ఆయన తెలిపారు. త్వరితగతిన పనులు పూర్తి చేసి అందుబాటులోకి తీసుకుని రావాలని జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ డి ఈ నరేందర్, ఏ ఈ శివకుమార్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నరసింహారెడ్డి, సీనియర్ నాయకులు వెంకటేష్, శ్రీరాములు, అశోక్ సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల సమస్యలపై రాష్ట్ర మంత్రి కి వినతి పత్రం సమర్పణ.



కోరుట్ల జూన్ 28 (వుదయం ప్రతినిధి) ఎస్సీ ఎస్టీ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మంత్రిగా బాధ్యతలు తీసుకున్న తర్వాత మొదటిసారి కోరుట్ల పట్టణానికి విచ్చేసిన మంత్రి కి గురుకులాల రాష్ట్ర కమిటీ సభ్యులు గౌరు మంతుల సురేందర్ జగిత్యాల జిల్లా పేరెంట్ కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు రాష్ట్రంలోని గురుకులాలలో ఉన్న సమస్యలు తెలియజేస్తూ హైదరాబాద్ గౌలిదొడ్డిలో బైపీసీ క్లాస్ ను తొలగించినారు అక్కడనే కొనసాగించాలని బాచుపల్లి కోడింగ్ స్కూల్లో 10వ తరగతి క్లాస్ ను తొలగించినారు దానిని అక్కడే కొనసాగించాలని మల్కాజ్గిరి ఫైన్ ఆర్ట్స్ స్కూల్ ఏదులాబాద్ లో ఫిలిం థియేటర్ ఆర్ట్స్ కూడా తొలగించారు దానిని కూడా ఏర్పాటు చేయాలని థియేటర్ సార్ ను కూడా ఏర్పాటు చేయాలని తెలుపుతూ ఫైన్ ఆర్ట్స్ స్కూల్లో వారం రోజుల నుండి పిల్లలకు తాగు నీరు లేక పిల్లలు ఇబ్బందులు పడుతున్నారని తెలియజేశారు వెంటనే మంచి నీరు ఏర్పాటు చేయాలని మంత్రికి తెలియజేయగా రాష్ట్రంలో ఉన్న గురుకుల పాఠశాలలో ఎక్కడెక్కడ వాటర్ సమస్య ఉందో అక్కడ మిషన్ భగీరథ వాటర్ ఏర్పాటు చేయాలి లేని వాడలో ఆరో వాటర్ ఏర్పాటు చేయాలి రాష్ట్రంలో గురుకుల పాఠశాల కోసం స్థలం కేటాయించిన వాటిలో వెంటనే పర్మినెంట్ బిల్డింగ్ ఏర్పాటు చేయాలని వినతి పత్రం సమర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో గోరుమంతుల సురేందర్ రాష్ట్ర కమిటీ సభ్యులు జగిత్యాల జిల్లా పేరెంట్ కమిటీ సభ్యులు మోర్తటి శ్రీనివాస్ సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు

# డ్రగ్స్, గంజాయి నిర్మూలనలో విద్యార్థులు,యువత ముందుండాలి.



నర్సంపేట జూన్ 28 (వుదయం ప్రతినిధి): నర్సంపేట పట్టణంలో ఏఎస్ఆర్ సేవా స్వచ్ఛంద సంస్థ బాధ్యులు ఎర్రబోయిన రాజశేఖర్ ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాల నిర్మూలనలో భాగంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నర్సంపేట ఏసీపీ రవీందర్ రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి వారు మాట్లాడుతూ యువత విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా సక్రమమైన మార్గంలో నడుస్తూ చదువుల్లో రాణిస్తూ ఉన్నత ఉద్యోగాల్లో స్థిరపడే ఆలోచన చేయాలన్నారు. ఎక్కడైనా గంజాయి డ్రగ్స్ వాడుతున్నట్లు తెలిస్తే తక్షణమే 1908 కు కాల్ చేయాలన్నారు. లేదా పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయాలన్నారు. అట్టివారిపై తక్షణమే చర్యలు ఉంటాయని తెలిపారు. అనంతరం డ్రగ్స్ నిర్మూలన పై ప్రతిజ్ఞ చేయించారు. ఎం ఈ ఓ సారయ్య మాట్లాడుతూ విద్యార్థులు యువత మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. డ్రగ్స్ నిర్మూలన పట్ల నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ఏ సి.పి. పున్నం రవీందర్ రెడ్డి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్వయంకృషి స్వచ్ఛంద సంస్థ బాధ్యులు బెజ్జంకి ప్రభాకర్, సంస్థ సభ్యులు రాము సేవక్, ఇన్చార్జ్ హెడ్మాస్టర్ ఎల్ రమేష్, బుచ్చిరాములు, ఉమామహేశ్వర్, బిక్షపతి, పి.రమేష్, ఆబిధ, శైలజ, సుకన్య, గోపాల్ రావు, రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ గాజర్ల రవి అలియాస్ గణేష్ సంస్మరణ సభలో పాల్గొన్న పరకాల భూపాలపల్లి ఎమ్మెల్యేలు.



పరకాల జోన్ 28 (వుదయం ప్రతినిధి):జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం వెలిశాల గ్రామానికి చెందిన మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు, ఏవోబీ స్పెషల్ జోనల్ కమిటీ కార్యదర్శి, 2004 శాంతి చర్చల ప్రతినిధి గాజర్ల రవి అలియాస్ గణేష్ అలియాస్ ఉదయ్ మృతి చెందగా శనివారం వెలిశాల గ్రామంలో నిర్వహించిన వారి సంస్మరణ సభలో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొన్నారు.అనంతరం వారి చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి,గాజర్ల కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

# సాధారణ ప్రసవానికే మొగ్గు చూపాలి.

-జిల్లా మాత శిశు సంరక్షణ అధికారి డాక్టర్ జైపాల్ రెడ్డి



కోరుట్ల జూన్ 28 (వుదయం ప్రతినిధి) ప్రభుత్వ ఆసుపత్రులలో సాధారణ ప్రసవాలకే ప్రాధాన్యత ఇస్తామని అన్ని రకాల సేవలకు సిబ్బంది సిద్ధంగా ఉన్నారని జిల్లా మాత శిశు సంరక్షణ అధికారి డాక్టర్ జైపాల్ రెడ్డి అన్నారు.శనివారం కోరుట్ల ప్రభుత్వ ఆస్పత్రికి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు గర్భిణీ మహిళలకు సేవలు ఏవిధంగా అందుతున్నాయని వారికి ఎలాంటి ఇబ్బంది కలిగిన తమను సంప్రదించాలని వారికి సూచించారు గర్భిణీ స్త్రీలను అడిగి వారి సమస్యలపై ఆరా తీశారు తల్లి పిల్లల ఆరోగ్యం గురించి తెలుసుకున్నారు కుటుంబ నియంత్రణ ఆపరేషన్లకు ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు పి హెచ్ సి ల వైద్యులు ఆశా వర్కర్ ఏఎన్ఎం సూపర్ వైజర్ ల పని తీరు గురించి తెలుసుకున్నారు మహిళలకు కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సలు కుడా నిర్వహిస్తామని తెలిపారు గర్భిణీ స్త్రీలను ప్రసవాలు జరిగిన వారిని కలిసి వసతుల గురించి ఆరా తీశారు102 సేవలు వాటి రూట్ మ్యాప్ గురించి తెలుసుకున్నారు సమీక్ష సమావేశం నిర్వహించి అనంతరం అన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు ఈకార్యక్రమంలో ఏరియా ఆసుపత్రి సూపరెండేంట్ సునీత రాణి వైద్యురాలు విజయలక్ష్మి సూపర్వైజర్ ధనుంజయ్ ఫార్మాసిస్ట్ ఉదయ్ ప్రసాద్ ఏఎన్ఎం లు ఆశా కార్యకర్తలు సిబ్బంది పాల్గొన్నారు

# పేదల విద్యకు సహకారం

- సీనియర్ శెట్టి రజినీకాంత్ పెద్ద మనసు



మహబూబాబాద్ డోర్నకల్/( వుదయం ప్రతినిధి): మండల పరిధి వెన్నారం గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ శెట్టి రజినీకాంత్ పేద విద్యార్థుల చదువులకు సహకార అందించారు.ప్రభుత్వ పాఠశాలలో విద్యాభ్యసిస్తున్న పేద విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గతంతో పోలిస్తే ఈ ఏడాది విద్యార్థుల సంఖ్య పెరిగినట్లు చెప్పారు.ప్రభుత్వ బడుల్లో నాణ్యమైన విద్య అందుతుందన్నారు.ఇటీవల పాఠశాల అభివృద్ధికి 20000 ప్రకటించినట్లు తెలిపారు.ప్రతి ఒకరు ప్రభుత్వ బడి అభివృద్ధికి సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ శెట్టి వెంకన్న, గ్రామ పార్టీ అధ్యక్షుడు రాము, బండారి వెంకన్న, మత్స్యశాఖ డైరెక్టర్ వీరేందర్, ఆకుతోట వెంకన్న, భాస్కరరావు, సత్యం, కొప్పుల రంజాన్, జక్కుల వెంకన్న, అంమటి వీరేందర్, రాయల నాగేశ్వరరావు,మడెటి పార్టీ సతీష్, తోడేటి రవి, రాయల శ్యామసుందర్, భయ్యా ఉపేందర్, పుట్ట బంతి ఉపేందర్, రాజోలు నరసింహారావు, విశ్వనాథం, వాసయ్య, కుదుర్ల సతీష్, ఆవుల సతీష్, నల్లమాస సంతు , చెంచల హరీష్, అన్నెపర్తి రాము, జర్నలిస్ట్ సతీష్, టీచర్లు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇండ్లకు మార్కవుట్



నిజాంసాగర్, జూన్ 25(వుదయం ప్రతినిధి): నిజాంసాగర్ మండలంలోని బంజపల్లి గ్రామపంచాయతీ పరిధిలో పలువురు లబ్దిదారులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యాయి. కాగా మంజూరైన లబ్దిదారుల ఇండ్లకు శనివారం మార్కవుట్ చేయగా పంచాయతీ కార్యదర్శి, ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు దగ్గరుండి మార్కవుట్ పనులను పరిశీలించారు. ప్రభుత్వం అర్హులైన లబ్దిదారులకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసి వారి కలలను సాకారం చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, లబ్దిదారులు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు కల్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కుల పంపిణీ..

మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్



జగిత్యాల జూన్ 28 (వుదయం ప్రతినిధి) జగిత్యాల జిల్లాలోని బుగ్గారం మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరి పత్రాలను కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కుల అర్హులైన లబ్ధిదారులకు పంపిణీ చేసిన రాష్ట్ర ఎస్సీ ఎస్టీ మైనార్టీ వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తో కలిసి పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ శనివారం జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంలోని పోచమ్మ ఫంక్షన్ హాల్ లో ఇందిరమ్మ ఇండ్లు మంజూరి పత్రాలను కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను అర్హులైన లబ్ధిదారులకు అందజేయడం జరిగింది ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు పొందిన లబ్ధిదారులు సత్వరమే నిర్మాణాలు పూర్తి చేయాలని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు బుగ్గారం మండలం కేంద్రంలో పోచమ్మ ఫంక్షన్ హాల్లో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ తో కలిసి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు పంపిణీ తో పాటు కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణి చేశారు ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అమలు చేస్తున్నదని వివరించారు అత్యంత పేదలకు మొదటి ప్రాధాన్యత ఇస్తూ ఇండ్లు మంజూరు చేశామని తెలిపారు విడతల వారీగా ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని వెల్లడించారు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకునే వారికి రాష్ట్ర ప్రభుత్వం ఇసుకను ఉచితంగా ఇస్తుందని వెల్లడించారు సిమెంట్ స్టీల్ ధరలు తగ్గించేలా ప్రయత్నాలు చేస్తున్నదని వివరించారు అనంతరం జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ మాట్లాడుతూ ఇండ్ల మంజూరు పత్రాలు అందుకున్న లబ్ధిదారులు త్వరితగతిన ఇండ్ల నిర్మాణం మొదలు పెట్టాలని సూచించారు బేస్మెంట్ ఇతర దశలు పూర్తి కాగానే గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శి మున్సిపాలిటీల్లో వార్డ్ ఆఫీసర్ల దృష్టికి తీసుకెళ్లాలని వారు ఆన్లైన్లో నిర్మాణ దశను తెలియజేసి ప్రభుత్వం నుండి బిల్లులు త్వరగా అందేలా చర్యలు తీసుకుంటారని పేర్కొన్నారు ఇందిరమ్మ ఇండ్ల మంజూరి పత్రాలు 191 అర్హులైన లబ్ధిదారులకు అందజేశారు కల్యాణ లక్ష్మి 17 చెక్కులు 1 7 లక్ష ఒకవైతొమ్మిది వందల తొంబై ఏడూ చెక్కులను అర్హులైన లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో జగిత్యాల రెవిన్యూ డివిజనల్ అధికారి మధుసూదన్ హౌసింగ్ పీడీ ప్రసాద్ సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు